## కేంద్ర బడ్జెట్ ప్రజలకు ఏమాత్రం ఉపయోగకరంగా లేదు..!

**-బీఎస్ఎన్ఎల్ కార్యాలయం ముందు సీపీఎం ధర్నా**



బీఎస్ఎన్ఎల్ కార్యాలయం ముందు బైటాయించి ధర్నా నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

**ఉరవకొండ, ఫిబ్రవరి 24 ప్రభాత వార్త :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ ప్రజలకు ఎంతమాత్రం ఉపయోగకరంగా లేదని సీపీఎం నాయకులు మండిపడ్డారు. బడ్జెట్‌లో అన్ని రంగాలకు కోత విధించి సంపన్నులకు వెన్నుదన్నుగా నిలిచే బడ్జెట్‌ను ప్రకటించారంటూ పార్టీ పిలుపు మేరకు శుక్రవారం పట్టణంలోని స్థానిక బీఎస్ఎన్ఎల్ కార్యాలయం ముందు సీపీఎం పార్టీ ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా పార్టీ మండల కన్వీనర్ ఎన్.మధుసూదన్, సీనియర్ నాయకులు కె.ఆంజినేయులు, జిల్లా కమిటీ సభ్యులు ఎ.రంగారెడ్డి మాట్లాడుతూ దేశంలో 29శాతం మంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. దేశంలో కోటీశ్వరులు నిమిషానికి 2.5 కోట్ల రూపాయలు ఆర్జిస్తుండగా రైతులు, వ్యవసాయ కార్మికులు రోజుకు 30 మంది ఆత్మహత్యలు చేసుకొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సంపద 41శాతం ధనవంతలవద్ద ఉందని మరో పక్క 20 లక్షల మంది కనీస అవసరాలులేక వీధుల్లో బతుకుతున్నారన్నారు. భారతదేశ ఆహార సూచికలో 121 దేశాలలో భారతదేశ స్థానం 107గా ఉండగా ప్రతిరోజూ 35 కోట్ల మంది ఆకలితో అలమటిస్తున్నారని, ఆకలి చావులు కొనసాగుతున్నాయన్నారు. పెరుగుతున్న ఆరోగ్య ఖర్చులవల్ల ప్రతి సంవత్సరం 6.3 కోట్ల మంది పేదరికంలో వారి జీవితాలు నెట్టబడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు శ్రీనివాసులు, రవి, బాబు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా వచ్చేసింది..

**అగళి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** మండల పరిధిలోని నర్సాంబూది ఆర్‌బికె కేంద్రాన్ని ఏఓ శేఖర్‌నాయక్ శుక్రవారం తనిఖీ చేశారు. సదరు ఆర్‌బికె కేంద్రానికి యూరియా, డిఏపి సరఫరా అయిందని, అవసరం ఉన్న




రైతులు ఆర్‌బికె కేంద్రంలో సంప్రదించి కొనుగోలు చేయాలన్నారు. 27వ తేదిన పిఎం కిసాన్, రైతు భరోసా రైతుల ఖాతాల్లోకి జమా అవుతుందని ఇంకా భూమి వివరాలు, దాదాపు 270 మంది రైతులు ఇకెవైసి చేసుకోవాల్సి ఉందని, ఇకెవైసి అనంతరం పిఎం కిసాన్ కోసం రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఇకెవైసి కాని వారు రిజిస్ట్రేషన్ చేయని వారు ఆర్‌బికె కేంద్రంలో సంప్రదించాలని, 27వ తేది లోపు ఆ పని పూర్తి చేసుకోవాలని ఏఓ శేఖర్ నాయక్ అన్నారు.

## ఆ మండలంలో టీచర్ల ఓటర్లు ఇద్దరే అట..!

**- పోలింగ్ బూతులను పరిశీలించిన సెక్టోరల్ అధికారి**



పోలింగ్ బూత్‌లను పరిశీలిస్తున్న దృశ్యం

**అగళి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు దగ్గర పడుతున్నందున మడకశిర సెక్టోరల్ అధికారి వీర నరేష్, అగళి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభాత వార్త పలకరించగా.. అగళి మండలంలో ఇద్దరే టీచరు ఓటర్లున్నట్లు, ఓటర్ల జాబితాలో ఇద్దరి పేర్లు వచ్చినట్లు ఆయన తెలిపారు. గ్రాడ్యుయేట్ ఓటర్లుమాత్రం 390 మంది ఉన్నారు. మండలంలో వందలాదిమంది టీచర్లు ఉన్నా ఇద్దరు టీచర్లకు మాత్రం ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం వచ్చింది. మిగతా ఉపాధ్యాయులు ఓటుకు దరఖాస్తు చేసుకున్నారో లేదో తెలియని విషయం. మొత్తానికి ఓటరు అర్హత జాబితాలో ఇద్దరు టీచర్ల పేర్లు వచ్చాయి. వీరి వెంట ఎంపిడిఓ జీలాని, ఆర్ఐ గుర్రన్న, ప్రధానోపాధ్యాయులు గురు సిద్ధ మూర్తి, విఆరోలు నరసింహమూర్తి, వరలక్ష్మిలు ఉన్నారు.

## ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరగాలి

**అగళి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు జరిగే విధంగా సిబ్బంది అవగాహన కల్పించాలని డాక్టర్ గాయత్రి అన్నారు. అగళి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం సెక్టారు సమావేశంలో తెలిపారు. మండలంలోని ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు, ఆరోగ్య సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశాన్ని ఏర్పాటు చేసి వివరించారు. స్కూల్ పిల్లలకు వైద్యం, హెల్త్ ఐడి, బాలింతల ఆరోగ్య సమస్య, ఎన్‌సిడి, సిడి, పిల్లల ఎమ్యునైజేషన్‌పై ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపాలని తెలిపార. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది నరసరెడ్డి, లక్ష్మిదేవి, రెడ్డమ్మ, సుందరయ్య, భూషణ్‌నాయక్, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గాయత్రి

## రేపు పావగడకు కెఆర్‌పిపి రాష్ట్ర అధ్యక్షుడు గాలి జనార్ధన్‌రెడ్డి రాక



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నెరళకుంటే నాగేంద్రకుమార్

**పావగడ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** రేపు ఆదివారం పావగడ పట్టణానికి మాజీ మంత్రి కెఆర్‌పిపి స్థాపకుడు అధ్యక్షుడు గాలి జనార్ధన్‌రెడ్డి వస్తున్నట్లు ఆ పార్టీ నాయకుడు పావగడ నియోజకవర్గ అభ్యర్థి నెరళకుంటె నాగేంద్రకుమార్ తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. బెంగుళూరు నుంచి రోడ్డు మార్గం ద్వారా పావగడకు పది గంటల 30 నిమిషాలకు చేరుకుంటారని కణివేణహళ్లి గేటు సమీపంలో ఉన్న సుబ్రహ్మణ్య స్వామిని దర్శించుకుని ఎంఎజి సర్కిల్‌లోని కనకదాసు విగ్రహానికి పూలమాలవేసి అనంతరం ఎస్ఎస్‌కె రంగ మందిరంలో ఏర్పాటు చేసిన విద్యార్థుల పోటీ పరీక్షల శిక్షణ శిబిరాన్ని ప్రారంభించి అనంతరం శని మాత్మ సర్కిల్ నుంచి ర్యాలీగా వెళ్లి టోల్‌గేట్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తారన్నారు. అక్కడి నుంచి గురుభవన మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని కెఆర్‌పిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు కరియణ్ణ, జయశంకర్‌రెడ్డి, నాగభూషణ, ఎస్.హణుమంతరాయప్ప, మంజునాథ్, అంజన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఉమ్రా యాత్రకు బయలుదేరిన పీఏసీఎస్ ఛైర్మెన్ వడ్ల షేక్షావలి

**-ఘనంగా సన్మానించిన వైసీపీ ముస్లీం మైనార్టీ నాయకులు**



ఉమ్రా యాత్రకు వెళుతున్న వారిని సన్మానించిన వైసీపీ మైనార్టీ విభాగం నాయకులు

**ఉరవకొండ, ఫిబ్రవరి 24 ప్రభాత వార్త :** ఉరవకొండ పీఏసీఎస్ ఛైర్మెన్ వడ్ల షేక్షావలి తన కుటుంబ సభ్యులతో కలిసి పవిత్ర ఉమ్రా యాత్రకు బయలుదేరారు. ఈ సందర్భంగా శుక్రవారం తన నివాసంలో ఆయన్ను వైసీపీ ముస్లీం మైనార్టీ విభాగం నాయకులు శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. పర్యటన విజయవంతం కావాలని ఆకాంక్షించారు. వచ్చే ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి గెలుపుకోసం మక్కాలో ప్రత్యేక ప్రార్థనలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఉమ్రా యాత్రకు వెళుతున్న హాజీ వడ్ల షేక్షావలి, వడ్ల షమీర్, వడ్ల అనస్‌ల పర్యటన విజయవంతం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు జిల్లా సభ్యులు మీరాన్ బాషా, పీఏసీఎస్ సీఈఓ శిలార్ గౌస్, డైరెక్టర్ బాళ్ల ప్రసాద్, మండల కో ఆప్షన్ సభ్యుడు పామిడి సలీమ్, వడ్ల సలీమ్, ఇంతియాజ్, అన్వర్, ఆసీఫ్, హోతూరు బాషా, అబ్దుల్లా, దాదు, షాకీర్, బేల్దార్ శర్మస్, జిలాన్, రఫీక్, జాకీర్, బాషా, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

## 2025 నాటికి క్షయ వ్యాధి రహిత భారతదేశమే లక్ష్యం

**-జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్**



క్షయ వ్యాధిగ్రస్థులకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు, అధికారులు

**ఉరవకొండ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** 2025 నాటికి దేశంలో క్షయ వ్యాధిని పూర్తిగా రూపుమాపడమే లక్ష్యంమని ఇందుకోసం భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో చేపట్టిన టీబీ ముక్త్ భారత్ కార్యక్రమం 2021 అక్టోబర్ 21న ప్రారంభమైందని జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్ పేర్కొన్నారు. ఉరవకొండ లయన్స్‌క్లబ్ నిశ్చయ మిత్రలో భాగస్వాములై 40 మంది క్షయ వ్యాధిగ్రస్థులను దత్తత తీసుకొని వారికి 6 నెలలపాటు ఉచితంగా పౌష్టికాహారం కిట్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం పట్టణంలోని లయన్స్‌క్లబ్ స్టడీ, యోగ కేంద్రంలో క్లబ్ అధ్యక్షులు సప్తగిరి మల్లికార్జున ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఆమెతోపాటు స్థానిక టీబీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హరినాథ్‌రెడ్డి, ప్రభుత్వాసుపత్రి పీపీ యూనిట్ వైద్యులు డాక్టర్ సాహితి, ఎస్‌టీఎల్ఎస్ మానిక్యాలరావు, డీపీసీ మహేష్, ఎస్‌టీఎస్ కుళ్లాయమ్మ, రాకెట్ల పీహెచ్‌సీ హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్.యండి.షఫీ, క్లబ్ కార్యదర్శి బి.లక్ష్మినారాయణ, కోశాధికారి టి.నజీర్‌సాబ్, రీజినల్ ఛైర్మెన్ కొమ్మసాని బాలచంద్ర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వైద్యులు మాట్లాడుతూ టీబీ వ్యాధిగ్రస్థులకు ప్రభుత్వం ఉచితంగా అందించే మందులను క్రమం తప్పకుండా 6 నెలలు వాడితే వ్యాధి పూర్తిగా నయం అవుతుందన్నారు. ఒకటి రెండు నెలలు వాడి విడిచిపెట్టడం ద్వారా వ్యాధి నయంకాకపోగా సైడ్ ఎఫెక్ట్స్ అధికమవుతాయని కుటుంబ సభ్యులు, ఇతరులకు జబ్బును అంటించిన వారవుతారన్నారు. క్లబ్ అధ్యక్షులు సప్తగిరి మల్లికార్జున మాట్లాడుతూ టీబీ వ్యాధిగ్రస్థులకు 6 నెలలపాటు ఫుడ్ బాస్కెట్లు అందించడానికి క్లబ్ సభ్యులు, మిత్రులు ఎంతో సహకరించారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు టి.గణేష్‌బాబు, సి.నాగేశ్వరరావు, యేళ్ల ప్రభాకర్‌నాయుడు, గంగాధర్, యం.సి.నాగభూషణ, క్రిష్ణమోహన్, జాబీర్, గడిగే సూర్యనారాయణ, యం.సి.జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుంచి ప్రారంభంకానున్న ఇంటర్ ప్రాక్టికల్స్

**-మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడితే కఠిన చర్యలు-ప్రిన్సిపాల్**

**ఉరవకొండ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** ఈనెల 26వ తేదీ ఆదివారం నుండి ఉరవకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు ప్రాక్టికల్స్ (ప్రయోగ పరీక్షలు) జరుగుతాయని కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.మమత తెలిపారు. ఇందుకోసం అన్ని ప్రయోగశాలల్లోనూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఎవరైనా మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మొదటి సెషన్‌లో ఉదయం 9 గంటలకు, రెండవ సెషన్‌లో మధ్యాన్నం 2 గంటలలకు ప్రతిరోజూ మార్చి 4వ తేదీ వరకు ప్రాక్టికల్స్ కొనసాగుతాయన్నారు. ప్రాక్టికల్స్‌కు 232 మంది జనరల్ విద్యార్థులు, 162 మంది వృత్తి విద్యా విద్యార్థులు హాజరు కావాల్సి ఉంటుందన్నారు. అన్ని ప్రయోగశాలల్లోనూ సీసీ కెమెరాలు లైవ్ స్ట్రీమింగ్ చేయబడినవని విద్యార్థులు తమ పరీక్ష తేదీలను ముందుగా చూసుకొని హాజరు కావాలని సూచించారు.

## సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండకపోతే చర్యలు తప్పవు

**పెనుకొండ సబ్ కలెక్టర్ కె. కార్తీక్**



సచివాలయాన్ని తనిఖీ నిర్వహిస్తున్న సబ్ కలెక్టర్

**అమరావరం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** మండల పరిధిలోని హాలుకూరు గ్రామ సచివాలయం : 1 ను శుక్రవారం పెనుకొండ సబ్ కలెక్టర్ కె. కార్తీక్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది శాఖలకు సంబంధించిన సిబ్బందిపై ఆరాతీశారు. ప్రతి సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని సమయానికి సక్రమంగా విధులకు హాజరై అంకిత భావంతో పని చేయకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేసే విషయంలో ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని వెల్ఫేర్ అసిస్టెంట్‌కు శివలింగప్పకు తగు సూచనలు జారీ చేశారు. ఈకార్యక్రమం నందు తహాశీల్దార్ సురేష్‌కుమార్, ఆర్ఐ లక్ష్మీ, పంచాయతీ కార్యదర్శి నరేష్‌బాబు , మండల సర్వేయర్ దినేష్‌రెడ్డి, ఈఆర్వో శివకుమార్, రవికుమార్, సచివాలయ సిబ్బంది రంగనాథ్, హనుమంతరాయ, శివలింగప్ప, శృతి, సింధూర తదితరులు పాల్గొన్నారు.

## పావగడలో గడపగడపకు జెడిఎస్ పార్టీ

**- మాజీ ఎమ్మెల్యే తిమ్మరాయప్ప ప్రచారం**

**పావగడ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**

కర్ణాటక రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో పావగడ నియోజకవర్గంలో జెడిఎస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే కెఎం తిమ్మరాయప్ప ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. శుక్రవారం పట్టణంలోని కోటే ఆంజినేయస్వామికిప్రజలు నిర్వహించి పట్టణంలో గడపగడపకు ప్రచారాన్ని నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి చేపట్టిన పంచరత్న పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా తాలూకా జెడిఎస్ పార్టీ అధ్యక్షులు బలరామిరెడ్డి, ఎ స్‌పి ఈరన్న, రామకృష్ణారెడ్డి, అక్కులప్ప నాయుడు, జిపి వెంకటేష్, శ్రీరామ్‌సేన, రామాంజినేయులు, గుట్టహళ్లి మణి, సాధిక్, యూనిస్, గడ్డం తిమ్మరాజు, శకుంతలబాయి, అంబికా రమేష్ తదితరులు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే తిమ్మరాయప్ప

## వైభవంగా కొల్లాపురమ్మ దేవి విగ్రహ ప్రతిష్టాపన

**శ్రీరామేగౌడ్ కృషి అభినందనీయం**



జ్యోతి ప్రజ్వలన

**అమరావరం, ఫిబ్రవరి 24 ప్రభాత వార్త :** మండలంలో హేమావతి హెంజేరు సిద్దేశ్వరస్వామి చిన్న రథోత్సవాన్ని దాదాపు రూ. 65 లక్షలు వెచ్చించిన నిర్మించిన దాత, సమాజ సేవకుడు శ్రీరామేడౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల సరిహద్దు నందు ఉన్న దొడ్డ పులి కుంటగ్రామంలో దాదాపు మూడు కోట్ల రూపాయాలు వెచ్చించి నిర్మించి శ్రీ కొల్లాపురదమ్మ నూతన దేవాలయం నందు అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం వేద పండితుల చేత వేద మంత్రోచ్చరణలతో ప్రతిష్టాపన చేశారు. ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించిన శ్రీరామేగౌడ్ కృషి అభినందనీయమని విచ్చేసి వివిధ మఠలా సా ్వములు, ప్రజా ప్రతినిధులు, భక్తులు అభినందించారు. ఈసందర్భంగా హోమం కలశ స్థాపన విగ్రహ ప్రతిష్టాపన బ్రహ్మ కలశాభిషేకం, మహా పూజా కార్యక్రమాలను ట్రస్ట్ అధ్యక్షులు శ్రీరామేడౌడ్ కార్యదర్శి కరియన్నల సమక్షంలో గ్రామ ప్రజల సహకారంతో నిర్వహించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభ నందు మాజీ మంత్రి టి.బి జయచంద్ర, నంజావదూత స్వామిజీ, కనకపీఠం ఈశ్వరానందాపురి మహాస్వామి, వనకల్లు యాదవ సంస్థాపన బసవ రమానంద స్వామి, మహర్షి వాల్మీకి గురుకుల ఆశ్రమ పీఠాధిపతి పవన్‌కుమార్ స్వామిజీ, ఆది జాంభవ మఠం షఢాక్షరీ ముణి స్వామి, రామమూర్తిస్వామిలు పాల్గొన్నారు. దైవ కార్యాయాలు నిర్వహించడం ద్వారా గ్రామాల్లో శాంతి వాతావరణం ఉంటుందని భక్తి ద్వారా కుటుంబాల్లో శాంతి ఉంటుందన్నారు. మనిషిగా పుట్టిన ప్రతి ఒక్కరూ దైవ భక్తిని ఆలవర్చుకుంటే ప్రశాంత ఆరోగ్యం ఉంటుందన్నారు. నేడు ప్రపంచ దేశాలు భారతదేశం వైపు చూడటానికి ముఖ్య కారణం మన సంస్కృతి, అధ్యాత్మీకి చింత దైవ కార్యాలయే ప్రధాన భూమిగా నిలిచాయన్నారు. గ్రామంలో దేవాలయ నిర్మాణానికి కృషి చేసిన శ్రీరామేగౌడ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా వక్తలు ఆయనను ఘనంగా సన్మానం చేశారు. విచ్చేసి వక్తలకు ట్రస్టు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. విచ్చేసి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం నందు వివిధ శాఖల అధికారులు రమేష్, గోవిందప్ప, లోకేష్, శ్రీనివాస్‌గౌడ్, కాశీంరామ్ పవర్, భూవనేష్, నరసింహగౌడ్, హనుంతరాయప్ప, రైతు బోర్డు ఛైర్మన్ వీరేష్,సమాజ సేవలకు ఎస్ఆర్ గౌడ్, ఆర్ ఉగ్రేష్ తదితరులు పాల్గొన్నారు.



సమాజ సేవకున్ని సన్మానిస్తున్న దృశ్యం

## ప్రతి శుక్రవారం డ్రైడేను పాటించండి



అవగాహన కల్పిస్తున్న మున్సిపల్‌కమీషనర్

**మడకశిర ఫిబ్రవరి 24 ప్రభాతవార్త;** స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో శుక్రవారం ఎండిడివో సోనిబాంయి అధ్యక్షతన పారిశుద్ధ్య శుభ్రత ఫ్రైడే డ్రైడే ఆవశ్యకతను గురించి మడకశిర మండల మురియు పట్టణ అంగన్‌వాడి టీచర్లకు అవగామన సదస్సు నిర్వహించారు. సిడిపిఓ నాగమల్లేశ్వరి, శైలజ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు అరుణ, శంకరమ్మ మడకశిర డివిజన్ మలేరియా అధికారి భక్తుల కోదండరామిరెడ్డి సమావేశంలో మాట్లాడుతూ ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి అన్ని నీటి నిల్వలను పాత్రలను శుభ్రపరచి తిరిగి నీరు నింపుకునేలా మహిళలు ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. నీటిని వారానికి పైగా నిల్వ ఉంచకుండా పట్టణంలోని 20 వార్డులలో ప్రజలకు అవగాహన కల్పించి ప్రజలు రోగాల బారిన పడకుండా జాగ్రత్తలు తెలపాలన్నారు. వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించి ప్రజలు ముఖ్యంగా మహిళలు రోగాల బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత అంగన్వాడి టీచర్లపై ఉందన్నారు.

## వాడీ వేడిగా మండల సర్వసభ్య సమావేశం

**- అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రజా ప్రతినిధులు**



అధికారులపై మండిపడుతున్న సింగిల్ విండో అధ్యక్షులు, సర్పంచుల సంఘం అధ్యక్షులు

**రొద్దం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని మండల కార్యాలయంలో ఎంపిపి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మండల వ్యాప్తంగా కొన్ని శాఖల అధికారులు గైరా ్హజరు అయ్యారు. దీంతో హాజరైన ప్రజా ప్రతినిధులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్వసభ్య సమావేశం ఎప్పుడు జరిగినా కొంత మంది అధికారులు హాజరు కాకుండా తప్పించుకుంటున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని సర్వసభ్య సమావేశంలో తీర్మానం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయా శాఖల అధికారులు మండలంలోని ఏఏ పనులు, కార్యక్రమాలను సమావేశంలో తెలియజేశారు. ఏపిఓ జగదీష్‌పై సింగిల్ వి ండో అధ్యక్షులు లక్ష్మీనారాయణరెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు పరమేష్ లు గ్రామాల్లో గ్రామ సదస్సు లు నిర్వహించి గ్రామ ప్రజల సమస్యలను పనులను గుర్తించి ప్రణాళికలు సిద్ధం చేయాలని.లేని పక్షంలో ఏపిఓకు జగదీష్‌కు సమాచారం అందించలేందని ఏలాంటి కార్యక్రమాలు చేపట్టలేదని. ఇలా అయితే ప్రభుత్వంపై చెడ్డ పేరు వస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల రూపంలో పలు పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు చేరువ చేయడానికి కృషి చేస్తుంటే అధికారులు నిమ్మకు నీరెత్తిన్లు వ్యవహారిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయాలు ఆర్‌బికె. కేంద్రాలు ఆయా గ్రామాల్లో నిర్మించారని. గుతే_్తదారులకు ఇంత వరకు బిల్లులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. రెండు రోజుల క్రితం కలెక్టర్ బసంత్‌కుమార్ ఆకస్మీకంగా సచివాలయాలను, రైతు భరోసా కేంద్రాలను వీలేజ్ క్లీనిక్‌లు ఏర్పాటు చేసిన గుత్తేదారులకు త్వరలోనే బిల్లులు మంజూరు అవుతాయని కలెక్టర్ తెలియజేశారు. కానీ మండలంలో ఆయా శాఖలకు సంబంధించిన అధికారుల నిర్లక్ష్యంతోనే బిల్లులు జాప్యం జరుగుతుందని అధికారుల తీరుపై మండిపడ్డారు. అధికారులకు కమీషన్ల ను ప్రజా ప్రతినిధులు చందాల రూపంలో చెల్లించాల్సిన పరిస్థితి వస్తుందేమో ననీ సింగిల్ విండో అధ్యక్షులు లక్ష్మీనారాయణ రెడ్డి ఎద్దేవ చేశారు. జరగబోవు సర్వసభ్య సమావేశంలో అధికారులు నిర్లక్ష్యం జాప్యం చేస్తేసమావేశానికి రామని సర్పంచుల సంఘం అధ ్యక్షులు పరమేష్ అధికారులకు సూచించారు. ఎంపిపి చంద్రశేఖర్ చొరవ తీసుకుని రాబోవు సర్వసభ్య సమావేశానికి అధికారులందరూ హాజరై ప్రజా ప్రతినిధుల సమస్యలను పరిష్కరించే దిశగా హాజరు కావాలని సూచించారు. క్షేత్ర సహాయకులకు దాదాపు ఏడు, ఏనిమిది నెలల జీతాలు పంపలేదని.. ఇలాగైతే వారు కూలీలతో ఏలా పనులు చేయిస్తారని.. మీరు ఇచ్చిన టార ్గెట్‌ను ఏలా పూర్తి చేస్తామని.. ఏపీఓ జగదీష్, ఈసి, టెక్నిలక్ అసిస్టెంట్లు నిర్లక్ష్యం వీడి ప్రత్యేక దృష్టి సారించి కొనసాగించాలని ఎంపిపి చంద్రశేఖర్ , జెడ్పిటిసి పద్మా అక్కులప్పలు సూచించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ అనంతచారి, ఎంపిడివో రాబర్ట్ విల్సన్, మండలంలోని కొన్ని శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు, సింగిల్ విండో అధ్యక్షులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కొరతతో ఎండుతున్న పంటలు

**- లబోదిబో మంటూ రైతుల ఆవేదన**

**- విద్యుత్ అందించేందుకు కృషి చేస్తున్న అధికారులు**



ఎండుతున్న పంటలను చూపుతున్న రైతు

**గుడిబండ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మందలపల్లి, సిసిగిరి గ్రామ పంచాయితీలలో వ్యవసాయ బోర్లకు విద్యుత్ సరఫరా అంతంత మాత్రంగా ఉండటంతో పంటలు ఎండిపోతూన్నయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా విద్యుత్ ఏఈ విశ్వనాథ్‌ను వివరణ కోరగా మందలపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని వ్యవసాయ బోర్లకు నిరంతరాయంగా ఆటంకం లేదని విద్యుత్తును అందించేందుకు విద్యుత్ శాఖ అధికారులు గత కొన్ని రోజులుగా విశేష కృషి చేస్తున్నారని ఈ క్రమంలో మందలపల్లి సబ్ స్టేషన్‌కు విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రత్యేక విద్యుత్ లైన్లను ఏర్పాటు చేస్తున్నామని, దీన్నే హట్టి గ్రామంలో కొంత మంది విద్యుత్ లైన్ ఏర్పాటుకు ఆటంకం కలిగిస్తున్నారని అందువల్ల ఆలస్యం అవుతుందని కావున ప్రజలు రైతుల బాధలను దృష్టిలో పెట్టుకుని విద్యుత్ లైన్ ఏర్పాటుకు సహకరించాలని ప్రజలను కోరారు.

## కల్చరల్ జిల్లా అధ్యక్షులుగా జె. మారుతి రెడ్డి ఎంపిక

**- ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన మారుతిరెడ్డి**




ఎమ్మెల్యేకు స్వీట్స్ తినిపిస్తున్న దృశ్యం

**రొద్దం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** శ్రీ సత్యసాయి జిల్లా కల్చరల్ అధ్యక్షులుగా జె. మారుతి రెడ్డి నిగా కేంద్ర పార్టీ కారా ్యలయం నుంచి ఏంపిక ఉత్తర్వులు జారీ చేసింది. ఎంపికకు కృషి చేసిన పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా శుక్రవారం పెనుకొండ లోని వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే శంకర్‌నారాయణను ఆయన కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార ్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా కల్చరల్ అధ్యక్షులుగా జె. మారుతి రెడ్డితోపాటు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి రాంగోపాల్‌రెడ్డికి మొదటి ప్రధాన్యత ఓటు వేసి గెలిపించండి

**టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ**



ఓటర్లను అభ్యర్తిస్తున్న సవితమ్మ.

**రొద్దం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి కి మద్దతుగా శుక్రవారం రొద్దం మండలం పెద్ద మంత్తూరు గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ పట్టబద్రులను టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ, సీనియర్ నాయకులు మాధవ నాయుడు, చంద్రమౌళి, మాజీ జెడ్పిటిసి వెంకటరమణ, మాజీ సర్పంచ్ నల్లూరు గోపాల్, కల్లుకుంట హమనుమంతరాయుడు, చెరుకూరు అంజి, కృష్టప్ప, సానిపల్లి శ్రీనివాసులు టిడిపి కార్యకర్తలు వెళ్లి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి మొదటి ప్రధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులను అభ్యర్తించారు.

## అంగన్‌వాడి కేంద్రాల్లో వందశాతం పౌష్టికాహారం అందించాలి

**-ప్రీస్కూల్‌ను విజయవంతంంగా నిర్వహించాలి**

**-ఐసిడిఎస్ పిడి లక్ష్మికుమారి ఆకస్మిక తనిఖీ**



అవగాహన కల్పిస్తున్న పిడి

**గోరంట్ల, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** అంగన్‌వాడి కేంద్రాల్లో గర ్భవతులు, చిన్నారులు, బాలింతలకు వంతశాతం పౌష్టికాహారం అందించాలని, పంపిణీలో ఎవరు నిర్లక్ష్యం చేయరాదంటూ శ్రీసత్యసాయి జిల్లా ఐసిడిఎస్ పిడి లక్ష్మికుమారి సూచించారు. ఈ సందర్భంగా ఆమె గోరంట ్ల మండలంలోని మందలపల్లి-1, మందలపల్లి-2, ఖాజాపురం, గుంతపల్లి, గుమయ్యగారిపల్లి అంగన్‌వాడి కేంద్రాలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడి కేంద్రాల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రీస్కూళ్లను కేటాయించిన సమయానికి నిర్వహించాలని, వైసిపి సంపూర్ణ యోజన పథకం ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని ఎలాంటి అవకతవకలు లేకుండా అంగన్‌వాడి సిబ్బంది అందించాలన్నారు. ప్రధానంగా గర్భవతులు అంగన్‌వాడి కేంద్రాల్లోనే భోజనం చేసి వెళ్లేలా నాణ్యతగా వండి పెట్టాలని, మధ్యాహ్న భోజనం అందిస్తున్న సమయంలో కాల్షియం, పౌష్టికాహారం, పోషక పదార్థాలు ప్రతి ఒక్కరికి అందించాల్సిన బాధ్యత అంగన్‌వాడి సిబ్బందిపై వుందన్నారు. ఎవరు ఎలాంటి నిర్లక్ష్యం చేసినా చర్యలు తీసుకోవడం జరుగుతుందని బాధ్యతగా పనిచేసే అంగన్‌వాడిశాఖకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకరావాలని ఆమె కోరారు. పిడితో పాటు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రజిత పాల్గొన్నారు.

## సుంకలా పార్వతీదేవి అమ్మవారిని దర్శించుకున్న ఎంపిపి పుష్పావతి



**విడపనకల్లు, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** మండలంలోని పాల్తూరు గ్రామంలో వెలసిన శ్రీసుంకలా పార్వతీదేవి అమ్మవారి రథోత్సవం సందర్భంగా విడపనకల్లు ఎంపిపి పుష్పావతి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎంపిపికి స్వాగతం పలికారు. శాలువాతో సత్కరించి అమ్మవారి ప్రసాదము అందచేశారు. ఈ కార్యక్రమంలో విడపనకల్లు వైకాపా నాయకులు కరణం భీమిరెడ్డి, ఎంపిటిసిలు దాసరి వెంకటేష్, శివ, సర్పంచులు ఉమాశంకర్, రాజశేఖర్, వైసిపి నాయకులు వెంకటేష్, షణ్ముఖగౌడ్, కావలి వెంకటేష్, నాగరాజ్, వన్నూరుస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## కూతురి ప్రేమ వివాహం

**- తల్లిదండ్రుల ఆత్మహత్య యత్నాం**

**గుడిబండ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** మండల పరిధిలో చిగతుర్పి గ్రామంలో కూతురు ప్రేమ వివాహం చేసుకుందని తల్లిదండ్రులు ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. చిగతుర్పి గ్రామానికి చెందిన లక్ష్మమ్మ, మారెప్ప అనే భార్య భర్తలు తమ కూతురు తమకు ఇష్టం లేని వివాహం చేసుకుందనిపురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారు. చుట్టుపక్కల ప్రజలకు తెలియడంతో హుటాహుటిన గుడిబండ ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

